శుభకార్యానికి హాజరైన కొండూరి

గంభీరావుపేట, డిసెంబర్ 25: సముద్ర లింగాపూర్‌లో సింగిల్‌విండో వైస్ చైర్మన్ ఎర్ర రామానుజగౌడ్ ఇంట్లో శుభకార్యానికి నాఫ్స్‌కాప్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు సోమవారం హాజరయ్యారు. రామాంజగౌడ్ మనువడిని ఆశీర్వదించారు. ఇక్కడ ఉప సర్పంచ్ దేవేంద్రం, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు కమ్మరి రాజారాం, నాయకులు, తదితరులు ఉన్నారు.

అధైర్యపడొద్దు... అండగా ఉంటా

• ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ • బాధిత కుటుంబానికి పరామర్శ

మామిడిపల్లిలో లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న విప్, ఎమ్మెల్యే శ్రీనివాస్

కోనరావుపేట, డిసెంబర్ 25: అధైర్యపడొద్దు.. అన్నివిధాలా అండగా ఉంటానని బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భరోసానిచ్చారు. మండలంలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన తీపిరెడ్డి లక్ష్మారెడ్డి ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను సోమవారం ఆయన పరామర్శించారు. లక్ష్మారెడ్డి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని, సదరు కుటుంబానికి ప్రగాఢ సానూభూతి వ్యక్తం చేశారు. అలాగే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న లోకుర్తి నారాయణను పరామర్శించారు. అనంతరం మండల కేంద్రంలో దండు సంజయ్ ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, ఉపసర్పంచ్ ఎల్లాల రాం రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు జూకొంటి మల్లేశం, నాయకులు జవ్వాజి రాములు, సాగర్, మల్లారెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.

రామన్నకు కలిసిన నాయకులు

గంభీరావుపేట: కేటీఆర్‌కు వివాహ ఆహ్వాన పత్రిక అందిస్తున్న నాగపురి నగేశ్‌గౌడ్

గంభీరావుపేట, డిసెంబర్ 25: కొత్తపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు నాగపురి నగేశ్‌గౌడ్ సోమవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్‌ను కలిశాడు. ఈ నెల 31న జరుగనున్న తన అన్న కూతురు హారిక వివాహానికి తప్పకుండా రావాలని ఆహ్వాన పత్రిక అందించారు. ఆయన వెంట మధుసూదన్, శంకర్, గణేశ్, తదితరులు ఉన్నారు.

సిరిసిల్ల టౌన్, డిసెంబర్25: సిరిసిల్లకు చెందిన పలువురు నేతలు సోమవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటీఆర్‌ను హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. వీరిలో పోచమ్మ ఆలయ కమిటీ మాజీ ధర్మకర్త బీఆర్ఎస్ నాయకుడు కూర శ్రీధర్, లావణ్య, నాగుల మీనా, రాజ్‌కుమార్, తదితరులు ఉన్నారు.

కార్యవర్గం ఎన్నిక

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 25:తంగళ్లపల్లి మండల కేంద్రంలో రెడ్డి జన సమితి నూతన కార్యవర్గం ఎన్నికైంది. అధ్యక్షుడిగా ఎడ్మల బాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా గంగ రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సందిరి సంజీవ రెడ్డి, సహాయ కార్యదర్శిగా ఆసాని బాలలింగారెడ్డి, కోశాధికారిగా దోర్నాల జయరాంరెడ్డి ఎన్నికైనట్లు అధికారులు దోర్నాల భూపాల్ రెడ్డి, మాదిరెడ్డి రవీందర్‌రెడ్డి, దోర్నాల జనార్దన్‌రెడ్డి తెలిపారు. నూతన కార్యవర్గాన్ని సభ్యులు, నాయకులు అభినందించారు.

వినికిడి పరికరాలు అందజేత

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 25: తంగళ్లపల్లి మండలం మండెపల్లి గ్రామానికి చెందిన బండి పెద్దమల్లయ్య, ఒగ్గు మల్లయ్య వినికిడి సమస్యతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో వారు ఈ విషయాన్ని జిల్లా సంక్షేమశాఖ అధికారి లక్ష్మీరాజం దృష్టికి తీసుకెళ్లారు. సర్పంచ్ గనప శివ జ్యోతి, ఎంపీటీసీ బుస్స స్వప్న సోమవారం వారికి వినికిడి పరికరాలు అందించారు. ఇక్కడ బీఆర్ఎస్ నేత బుస్స లింగం, తదితరులు ఉన్నారు.

సిరిసిల్ల రూరల్: మున్సిపల్ పరిధిలోని చంద్రంపేట చర్చిలో క్రైస్తవులకు కేక్ తినిపిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ

చందుర్తి: క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని మాట్లాడుతున్న విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

• చర్చిల్లో క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు • కేక్‌లు కోసి.. స్వీట్లు పంచిపెట్టి సంబురాలు • శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు

జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. క్రైస్తవులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్‌లు కోసి.. స్వీట్లు పంచిపెట్టి సంబురాలు చేసుకున్నారు. వేడుకలకు ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై క్రైస్తవులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సర్వమత గ్రంథాలు శాంతిని ప్రభోదిస్తున్నాయని, ప్రతి ఒక్కరూ శాంతి మార్గాన్ని అనుసరించాలని పాస్టర్లు పిలుపునిచ్చారు.



సిరిసిల్ల టౌన్: శివనగర్ చర్చిలో కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులు, క్రైస్తవులకు తినిపిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య, గూడూరి ప్రవీణ్

సిరిసిల్ల టౌన్, డిసెంబర్25: జిల్లా కేంద్రంలో క్రిస్మస్ వేడుకలు అంబరాన్నంటాయి. స్థానిక బీవైనగర్‌లోని చర్చిలో నిర్వహించిన వేడుకలకు మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అందరూ సంతోషంగా పండుగ జరుపుకోవాలన్న ఉద్దేశంతో కానుకలు అందించామని తెలిపారు. శివనగర్ ప్రార్థన మందిరంలో నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ మంచె శ్రీనివాస్, అగ్గి రాములు, చొప్పదండి ప్రకాశ్ పాల్గొన్నారు.

వేములవాడ రూరల్, డిసెంబర్ 25: వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి, బాలరాజుపల్లి, హన్మాజీపేట, మల్లారంతోపాటు నాంపెల్లి, తిప్పాపూర్, శాత్రాజుపల్లిలోని చర్చిలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు.

కోనరావుపేట, డిసెంబర్ 25: మండల కేంద్రంలో నిర్వహించిన క్రిస్మస్ సంబురాల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను పాస్టర్లు సన్మానించి ఆశీర్వదించారు. తర్వాత ఆయన కేక్ కట్ చేసి క్రైస్తవులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా, రాస రవి ఉన్నారు. నిమ్మపల్లి, మామిడిపల్లి, వట్టిమల్లతోపాటు అన్ని గ్రామాల్లో సంబురాలు చేసుకున్నారు. నిమ్మపల్లి బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్లు సోమయ్య, జయలక్ష్మి యేసు సువార్తను చెప్పారు.

గంభీరావుపేట, డిసెంబర్ 25: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో క్రిస్మస్ పండగను నిర్వహించారు. చర్చిల్లో కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

రుద్రంగి, డిసెంబర్ 25: మండల కేంద్రంలోని చర్చిలో క్రైస్తవులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. అందరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని పాస్టర్లు సూచించారు.

వీర్నపల్లి, డిసెంబర్ 25: మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో ఉదయం నుంచే చర్చిల్లో ప్రార్థనలు చేస్తూ ఏసుప్రభును స్మరించుకున్నారు. ఏసు వేషధారణలో చిన్నారులు నిర్వహించిన నాటక ప్రదర్శన పలువురినీ ఆకట్టుకున్నది. వీర్నపల్లి ముఖ్య కూడలిలో చిన్నారులతో కలిసి ప్రజాప్రతినిధులు కేక్ కట్ చేశారు. ఇక్కడ సర్పంచులు పాటి దినకర్, గొర్రె కరుణ, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మల్లారపు అరుణ్‌కుమార్ ఉన్నారు.

చందుర్తి, డిసెంబర్ 25: పలు గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పలు చర్చిల్లో పాస్టర్లు ఏసు విశిష్టతను వివరించారు. ఇక్కడ జడ్పీటీసీ నాగం కుమార్, ఎంపీటీసీలు మ్యాకల గణేశ్, పులి రేణుక, పులి సత్యం, సంటి ఏసుదాసు, నీరటి ప్రసాద్, బాణాల రవీందర్‌రెడ్డి, వట్టిమల్ల రవి, గుజ్జుల నరేశ్, తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 25: మండల కేంద్రంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఇక్కడ ఎంపీపీ పిల్లి రేణుక, సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఎంపీటీసీ ఎన్గందుల అనసూయ, నేతలు బండారి బాల్‌రెడ్డి, పిల్లి కిషన్, నర్సింహులు, అఫ్సరున్నీసా, పాస్టర్ అబ్రహం ఉన్నారు.

ఇల్లంతకుంట, డిసెంబర్ 25: జవారుపేట గ్రామ చర్చిలో ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి కేక్ కట్ చేసి సంబురాల్లో పాల్గొన్నారు. ఇక్కడ సర్పంచ్ అన్నాడి కరుణ, ఉప సర్పంచ్ భూపతి, పాస్టర్ కరుణాకర్, స్వామి ఉన్నారు.

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 25: మున్సిపల్ పరిధిలోని చంద్రంపేట చర్చిలో నిర్వహించిన సంబురాల్లో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పాదర్ బ్రదర్ ఏసుదాస్, మాజీ ఎంపీటీసీ సూర దేవరాజు, తదిరులు ఉన్నారు. అలాగే తంగళ్లపల్లి మండలంలోని పలు గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. ఇక్కడ ఎంపీపీ పడిగెల మానస, నేతలు అంకారపు రవీందర్, పడిగెల రాజు, ఫాదర్ జేమ్స్‌రెడ్డి ఉన్నారు.

ముస్తాబాద్, డిసెంబర్ 25: మండలంలోని ప్రార్థన మందిరాల్లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. చర్చిలను విద్యుద్దీపాలతో అలంకరించారు. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. పెద్దల కాలనీలో జరిగిన వేడుకల్లో బీఆర్ఎస్ యువజన నాయకుడు మెంగని మనోహర్ పాల్గొని స్వీట్లు తినిపించారు.

బోయినపల్లి, డిసెంబర్ 25: మండలంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతపల్లి, బోయినపల్లి, విలాసాగర్, కొత్తపేట, తడగొండ గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

వీర్నపల్లి: మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న ప్రజాప్రతినిధులు

కోనరావుపేట: నిమ్మపల్లి నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న క్రిస్టియన్లు

తాళ్లపల్లిలో ఘనంగా మల్లన్న జాతర

ఇల్లంతకుంట, డిసెంబర్ 25: తాళ్లపెల్లి గ్రామంలో మల్లన్న ఆలయ జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం ఆలయంలో ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎంపీపీని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించి, స్వామి వారి చిత్రపటం అందజేశారు. తర్వాత గ్రామానికి చెందిన చింతలపెల్లి రాజిరెడ్డిని పరామర్శించారు. ఇక్కడ మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య, నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి, గ్రామశాఖ అధ్యక్షుడు సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, కళ్లెం వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ యాస తిరుపతి, కడగండ్ల తిరుపతి, బోడ సాయికృష్ణ, అబ్బు వెంకటరమణరెడ్డి, తదితరులు ఉన్నారు.

ఎంపీపీ వెంకటరమణారెడ్డికి స్వామివారి ప్రసాదం అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

క్రిస్మస్.. కులమతాలకు అతీతం

• బీఆర్ఎస్ నాయకుడు చల్మెడ లక్ష్మీనరసింహారావు

వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేత చల్మెడ లక్ష్మీనరసింహారావు, కౌన్సిలర్లు, నాయకులు

వేములవాడ, డిసెంబర్ 25: కులమతాలకు అతీతంగా జరుపుకొనే పండుగ క్రిస్మస్ అని బీఆర్ఎస్ నేత చల్మెడ లక్ష్మీనరసింహారావు పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ మంజునాథ ఫంక్షన్‌హాల్‌లో మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు సువర్ణ–మల్లేశం దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అలాగే వేములవాడ మల్లారం రోడ్డు వద్ద ఉన్న సియోను ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకలకు హాజరై క్రైస్తవులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కారదర్శి క్రాంతికుమార్, కౌన్సిలర్లు యాచమనేని శ్రీనివాస్‌రావు, నిమ్మశెట్టి విజయ్, ఇప్పపూల అజయ్, నాయకులు సలీం, టైలర్ శ్రీనివాస్, మధు, పాస్టర్లు జాన్, రాజు పాల్గొన్నారు.

హక్కులు ఉల్లంఘిస్తే చర్యలు

• జాతీయ మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 25: ఎవరైనా మానవ హక్కులు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జాతీయ మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర అధ్యక్షుడు అయిలినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడు విశ్వనాథుల రమేశ్ ఆధ్వర్యంలో సోమవారం తంగళ్లపల్లి మండల కేంద్రంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ కౌన్సిల్ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులకు మానవ హక్కులపై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, వర్ణ, లింగ, కులమత రాజకీయాలకు వివక్ష గురికాకుండా ఉండే హక్కులు స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవదూత హరిదాస్, ఉపాధ్యక్షుడిగా పయ్యావుల కనకయ్య, అదనపు ప్రధాన కార్యదర్శిగా గ్యాద సత్తయ్య, కన్వీనర్‌గా విశ్వనాథుల లక్ష్మణ్, కో కన్వీనర్‌గా బొడ్డుల నరేందర్, కోఆర్డినేటర్‌గా అన్నల్ దాస్ వెంకటేశం ప్రకటించారు. ఇక్కడ పయ్యావుల లక్ష్మణ్, లక్ష్మీనర్సు, నరేందర్, రాజమల్లు, గణేశ్, అశోక్, లింగం, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు రమేశ్

ప్రవీణ్‌కు 'బంగారు నంది' అవార్డు

వేములవాడ రూరల్, డిసెంబర్ 25: వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన రోమాల ప్రవీణ్ కుమార్‌కు నేషనల్ బంగారు నంది అవార్డును జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేశారు. దాదాపు 50సార్లు రక్తదానం చేసి, స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఆయన సేవలను గుర్తించిన హైదరాబాద్‌కు చెందిన జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ ప్రవీణ్‌కు2023 నేషనల్ బంగారు నంది అవార్డు ప్రకటించింది. ఆదివారంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారత్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రవీణ్‌కు జీసీఎస్ వల్లూరి ఫౌండర్ శ్రీనివాస్‌తోపాటు బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, మాజీ మంత్రి రాజేశంగౌడ్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, రిటైర్డ్ జడ్జి మధుసూదన్ అవార్డు అందించారు. తనకు అవార్డు రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రవీణ్ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని చెప్పారు.

హైదరాబాద్‌లో అవార్డు స్వీకరిస్తున్న రోమాల ప్రవీణ్

మంత్రి వర్గంలో అవకాశమివ్వాలి

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 25: రాష్ట్ర మంత్రి వర్గంలో లంబాడాలకు అవకాశం కల్పించాలని బంజారా సేవాలాల్ సంఘం జిల్లా అధ్యక్షుడు అజ్మీరా రాజునాయక్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇక్కడ భూక్యా శంకర్‌నాయక్, భూక్యా సీత్యానాయక్, అజ్మీరా తిరుపతినాయక్, గుగులోత్ పెంటయ్య, ప్రభునాయక్ తదితరులు ఉన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల సతా

వేములవాడ టౌన్, డిసెంబర్ 25: జగిత్యాలలోని విరూపాక్షి గార్డెన్‌లో తెలంగాణ స్థాయి ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్ 2023 ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీల్లో వేములవాడకు చెందిన ఒకినవా స్పోర్ట్స్ కరాటే స్కూల్ విద్యార్థులు సత్తాచాటారు. సూర్యజైచందర్, బంగారు సాయి, మణిహర్షిత్, అప్సర్, ఆర్యనందన్, బస్వంత్, జశ్విత్, ఉప్పల పవన్‌రాజ్, ఉదయ్, సూర్యసుశీల్, షాహిద్, తనహాజ్ కాంస్య పతకాలను రాష్ట్ర స్థాయిలో అందుకున్నారు. కరాటే స్కూల్ టీం మేనేజర్‌గా తిరుపతి, కనికరపు రాజశేఖర్ వ్యవహరించారు. విద్యార్థులను జిల్లా స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు దేవయ్య, రాష్ట్ర కరాటే అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మన్నాన్ అభినందించారు.

ముస్తాబాద్ ఆయకట్టుకు నీటి విడుదల

ముస్తాబాద్, డిసెంబర్ 25: ముస్తాబాద్ మండల ఆయకట్టుకు యాసంగి పంటల సాగు కోసం ఎగువమానేరు కుడి కాలువ ద్వారా సోమవారం నీటిని విడుదల చేసినట్లు ఇరిగేషన్ డీఈ రవికుమార్ తెలిపారు. మండలంలోని ఎనిమిది గ్రామాల్లో 10వేల ఎకరాలకు ప్రాజెక్ట్ నీరు అందించే ఏర్పాట్లు చేశామని, రైతులు సహకరించాలని కోరారు. రాంరెడ్డిపల్లె, గోపాల్‌పల్లె, కొండాపూర్, గూడూర్, గూడెం, నామాపూర్, ముస్తాబాద్, పోతుగల్ గ్రామాల రైతుల కోసం నీరు విడుదల చేసినట్లు చెప్పారు. రైతులు వారి పొలాలకు వెళ్లే పిల్ల కాలువలను శుభ్రం చేసుకోవాలని, సూచించారు. ఇక్కడ గంభీరావుపేట డీఈ నార్సింగ్, సిబ్బంది రాజు, రమేశ్ ఉన్నారు.

ముస్తాబాద్ మండల ఆయట్టుకు నీటిని విడుదల చేస్తున్న అధికారులు

28నుంచి 'ప్రజా పాలన'

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 25: తంగళ్లపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 28 నుంచి ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎంపీడీవో లచ్చాలు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు అన్ని గ్రామాల్లో ప్రజాపాలన చేపట్టనున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

దత్తాత్రేయ ఉత్సవాలు ప్రారంభం

బోయినపల్లి, డిసెంబర్ 25: మండలంలోని వరదవెల్లిలో సోమవారం దత్తాత్రేయ స్వామి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సారి కూడా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గుట్టపైన ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం రెండు బోట్లు ఏర్పాటు చేసింది. మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం ఆలయానికి రానున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

'భగీరథ' సరఫరా నిలిపివేత

కలెక్టరేట్, డిసెంబర్ 25: మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ అందించే నీటి సరఫరాను ఈ నెల 27, 28 తేదీల్లో నిలిపివేయనున్నట్లు మిషన్ భగీరథ, గ్రిడ్ సబ్ డివిజన్ సిరిసిల్ల ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ బీ రాము సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సిరిసిల్లలోని 120 ఎంఎల్‌డీ నీటి శుద్ధి కేంద్రంలో మరమ్మత్తుల కోసం బుధ, గురువారాలు ప్లాంట్ నిలిపివేయనున్నట్లు చెప్పారు. సిరిసిల్ల, వేములవాడ, చొప్పదండి నియోజకవర్గాలలోని గ్రామాలు, మున్సిపాలిటీలకు నీటి సరఫరా నిలిపివేస్తామని తెలిపారు. 29న నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని వెల్లడించారు. అంతవరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

సిరిసిల్ల రూరల్/ఇల్లంతకుంట, డిసెంబర్ 25: సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని బాబాజీనగర్‌కు చెందిన కొండపల్లి చందనకు ₹15,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఎరవెల్లి వెంకటరమణరావు అందజేశారు. ఇక్కడ బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు షేక్‌అలీ, బడుగు నాగరాజు, తదితరులు ఉన్నారు. అలాగే ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్‌లో శీలం లక్ష్మికి ₹11వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును సర్పంచ్ గొడిసెల జితేందర్‌గౌడ్ అందజేశారు.

ట్రాక్టర్ బోల్తా: డ్రైవర్ మృతి

ఇల్లంతకుంట, డిసెంబర్ 25: కెనాల్‌లో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడగా డ్రైవర్ మృతి చెందిన ఘటన వల్లంపట్లలో చోటుచేసుకున్నది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. వల్లంపట్ల గ్రామానికి చెందిన ఎరవెల్లి చంద్రయ్య నెల రోజుల క్రితం మృతి చెందగా, ఆయన పెద్ద అల్లుడు కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన మెరుగు శ్రీనివాస్(35) అత్తగారింటికి వచ్చాడు. ఈ క్రమంలో సోమవారం అత్తగారి పొలంలో దున్నడానికి బంధువుల ట్రాక్టర్ తీసుకుని వస్తుండగా, అదుపు తప్పి కెనాల్‌లో బోల్తాపడింది. ఈ ప్రమాదంలో శ్రీనివాస్ ట్రాక్టర్ కిందపడి మృతి చెందాడు. శ్రీనివాస్ భార్య సంధ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ప్రేమ్‌చంద్ తెలిపారు.

యువతకు సన్మానం

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 25: గుండారం గ్రామానికి చెందిన పలువురు యువతీ యువకులు వివిధ రంగాల్లో సక్సెస్ కావడంతో సర్పంచ్ భూక్యా శంకర్‌నాయక్, పాలకవర్గ సభ్యులు సోమవారం వారిని సన్మానించారు. కానిస్టేబుళ్లు భూక్యా రాజు, రాజునాయక్, జూనియర్ అసిస్టెంట్ (డిస్ట్రిక్ కోర్టు) మూడావత్ సౌజన్య, క్రీడాపోటీలో జాతీయ స్థాయికి ఎంపికైన బానోత్ హరిశ్చంద్రప్రసాద్‌ను అభినందించారు. ఇక్కడ ఉపసర్పంచ్ బాలయ్య, వార్డు సభ్యులు ఉన్నారు.

అభివృద్ధి చేసుకుందాం

ముస్తాబాద్, డిసెంబర్ 25: అందరి సహకారంతో రెడ్డి సంఘాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని ముస్తాబాద్ మండలాధ్యక్షుడు కుంబాల మల్లారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయనను మండల కేంద్రంలో ఎన్ఆర్ఐ ఎళ్ల రాంరెడ్డి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, జిల్లా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి, బీఆర్ఎస్ నాయకులు కొండ శ్రీనివాస్‌గౌడ్, తెర్లుమద్ది మాజీ సర్పంచ్ ఈసరి కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.